01ATP10F_01ATP10F.qxd 10-03-2025 PM 11:17 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 11 మార్చి 2025 పేజీలు : 04

బీసీల సమస్యలపై అసెంబ్లీలో ఎమ్మెల్యే పరిటాల సునీత గళం

అసెంబ్లీలో మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం, మార్చి 10 ప్రభాతవార్త బ్యూరో

బీసీ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న అసౌకర్యాల మీద రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీ దృష్టికి తీసుకొచ్చారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆమెకు అవకాశం రాగా బీసీల సమస్యల్ని సభ దృష్టకి తీసుకెళ్లారు. ముందుగా బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి 47వేల కోట్లకు పైగా నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీల కోసం ప్రకటించిన ప్రత్యేక రక్షణ చట్టాన్ని అమలుచేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో బీసీ విద్యార్థుల కోసం స్కూల్స్, హాస్టల్స్ ఏర్పాటు చేశారన్నారు. ఇందులో భాగంగా మా సొంత మండలంలోని నసనకోట సమీపంలో రాష్ట్రంలోనే ఆదర్శంగా ఎంజేపీ బాలికల పాఠశాల నిర్మించారని, ఇప్పుడు ఆ పాఠశాలను జూనియర్ కళాశాలకు కూడా అప్ గ్రేడ్ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. గత 5ఏళ్ల వైసీపీ పాలనలో ప్రభుత్వం హాస్టల్స్, స్కూల్స్ పరిస్థితిని గాలికి వదిలేసిందన్నారు. బీసీ హాస్టల్స్, ఎంజేపీ, మోడల్ పాఠశాలల్లో విద్యార్థులకు తగినన్ని బాత్ రూమ్‌లు, టాయిలెట్స్ లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. చెన్నేకొత్తపల్లి బీసీ బాలుర హాస్టల్, పేరూరు ఎంజేపీ బాలుర పాఠశాల, కనగానపల్లి మోడల్ పాఠశాలల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉందన్నారు. చెన్నేకొత్తపల్లి బీసీబాలుర హాస్టల్ లో తగినన్ని బాత్ రూమ్‌లు, టాయిలెట్స్ లేక హాస్టల్ గోడ దూకి బయటకు వెళ్తున్నారని, పక్కనే రైల్వే ట్రాక్ ఉండడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అలాగే వంట గదులు నిర్మించాలని కోరారు. రామగిరి మండలకేంద్రంలో కొత్త బీసీ హాస్టల్ భవనంతో పాటు కొన్ని సమస్యల్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. వెనుకబడిన అనంతపురం జిల్లాలో పేద విద్యార్థులు చదువుకునేందుకు ఇంకా ఎక్కువ సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు గత ఐదేళ్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రుణాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ రుణాలు ఇస్తున్నారన్నారు. అయితే మా ప్రాంతంలో బీసీలు ఎక్కువగా ఉన్నారని, వారిలో కొందరికే రుణాలు వచ్చాయన్నారు. రుణాల సంఖ్యను మరింత పెంచాలని సంబంధితశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే సునీత మాట్లాడిన అంశాల మీద స్పీకర్ రఘురామకృష్ణంరాజు అభినందించారు. ఏ అంశం గురించి మాట్లాడాలో ఏ సమస్య ఉందన్నది వాటి గురించి సమయం వృథా చేయకుండా చక్కగా వివరించారని కొనియాడారు.

- గత ప్రభుత్వంలో బీసీలను పట్టించుకున్న పాపానపోలేదు
- సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు కల్పించండి
- బీసీలకు మరిన్ని రుణాలు ఇవ్వాలంటూ విజ్ఞప్తి
- ఎమ్మెల్యే సునీతను అభినందించిన స్పీకర్ రఘురామకృష్ణంరాజు

ఖాద్రీశుని బ్రహ్మోత్సవాల్లో మంత్రి లోకేష్

- కమనీయంగా ఖాద్రీశుని కళ్యాణం
- స్వామివారి కల్యాణోత్సవానికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి
- మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం పలికిన ఆలయ అధికారులు

కళ్యాణ వేదికపై కొలువు తీరిన శ్రీదేవి భూదేవి సమేత నరసింహుడు

ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు తీసుకొస్తున్న రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారాలోకేష్



పూజల్లో పాల్గొన్న మంత్రి నారాలోకేష్

మాంగళ్యధారణ చేస్తున్న పండితులు

కదిరి, మార్చి 10 ప్రభాతవార్త

కదిరి శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలోని శ్రీమాత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారాలోకేష్ పాల్గొన్నారు. ఇలపై వెలసిన మహా విష్ణువు ప్రతిరూపం కదిరి శ్రీమాత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 9వ తేదీన అంకురార్పణతో ప్రారంభమయ్యాయి. 15 రోజులపాటు వైభవంగా సాగనున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం జరిగిన స్వామివారి కల్యాణమహోత్సవంలో మంత్రి పాల్గొని ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కల్యాణ మహోత్సవాన్ని వీక్షించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వేదపండితులు వసంత వల్లభుడికి మంత్రి నారాలోకేష్‌తో సంకల్పం చేయించారు. ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. అంతకుముందు శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు వేద పండితులు,

మిగతా 4లో

రూ.135 కోట్లతో నగరపాలక బడ్జెట్ ఆమోదం

స్టాండింగ్ కమిటీ బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతున్న మేయర్, కమిషనర్, రాండింగ్ కమిటీ సభ్యులు, ఆయా శాఖల అధికారులు

అనంతపురం మార్చి 10 ప్రభాతవార్త

నగర అభివృద్ధి కోసం రూ.135 కోట్లతో బడ్జెట్ కు ఆమోదముద్ర వేసింది. సోమవారం మేయర్ చాంబర్ లో స్టాండింగ్ కమిటీ చైర్మన్, నగర మేయర్ మహమ్మద్ వసీం అధ్యక్షతన బడ్జెట్ స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.స్టాండింగ్ కమిటీ సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పలు రకాల అభివృద్ధి పనులు చేపట్టడానికి రూ.135 కోట్లతో అనంతపురం నగరం బడ్జెట్ ను స్టాండింగ్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. నగరంలో చెత్తను తరలించేందుకు 30 ట్రాక్టర్లు అద్దె ప్రాతిపదికన తీసుకోవడానికి ఆమోదం తెలిపారు. శ్రీనగర్ కాలనీ, కోవూరు నగర్,సాయి నగర్లో అభివృద్ధి పనులకు అనుమతి ఇచ్చామన్నారు. వేసవిలో ఎక్కడ తాగునీరు సమస్య లేకుండా ఉండాలని అధికారులకు మేయర్ సూచించారు. స్టాండింగ్ కమిటీ సమావేశంలో నగర కమిషనర్ బాలస్వామి, డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు, స్టాండింగ్ కమిటీ సభ్యులు రహంతుల్లా, నరసింహులు, సుజాత, అనిల్ కుమార్ రెడ్డి, వినూత్న,ఎస్ఈ చంద్రశేఖర్ , ఈ ఈ షాకీర్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి

- వన్ సర్వే నెంబర్ - వన్ ఇ-ఫైల్ విధానం అమలు చేయాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మార్చి 10 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, డిప్యూటి కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, రామ్మోహన్, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 419 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలను ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం గ్రామంలోని మారుమూల నిరుపేద కుటుంబాలకు చేరే విధంగా చూడాలని, ఆ విధంగా అధికారులు ప్రణాళిక తయారు చేయాలన్నారు. అదేవిధంగా గ్రామంలో ఉండే ప్రజలకు ఎవరికి ప్రభుత్వ పథకాలు లభించలేదో గుర్తించి, అర్హత గల వారికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడాలన్నారు. మండల అభివృద్ధి అధికారి, మున్సిపల్ కమీషనర్లు, మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో వీటిని అమలు అయ్యే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా ప్రజా వేదికలో రిటైర్డ్ మిలటరీ ఉద్యోగి బళ్లారి సత్యనారాయణ తమ స్థలాన్ని రూరల్ తహశీల్దార్ మోహన్‌కుమార్ వేరే వారికి ఇచ్చారని సోమవారం కలెక్టర్‌కు అర్జీ రూపంలో ఇచ్చారు. ఈ అర్జీని వెంటనే పరిష్కరించాలని సైనికుల అధికారి తిమ్మప్ప, జాయింట్ కలెక్టర్, ఆర్‌డిఒతో కలసి అక్కంపల్లిలోని కొడిమి ప్రాంతంలో ఈ పొలాన్ని పరిశీలించి రిటైర్డ్ మిలటరీ వ్యక్తి బళ్లారి సత్యనారాయణకు న్యాయం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ రామచంద్రారెడ్డి, సిపిఒ అశోక్ కుమార్, డిఆర్‌డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హౌసింగ్ పిడి శైలజ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డ్వామా పిడి సలీమ్‌భాష, డిటిసి వీర్రాజు, పిఆర్ ఎస్ఈ జహీర్‌అస్లాం, జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, ఆర్టీసి ఆర్ఎం సుమంత్, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, డిఈఓ ప్రసాద్‌బాబు, సర్వే ఏడి రూప్లనాయక్, పశుసంవర్ధకశాఖ జెడి వెంకటస్వామి, ఎల్‌డిఎం నర్సింగరావు, డిపిఓ నాగరాజునాయుడు, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, డిసిఓ అరుణకుమారి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, కలెక్టరేట్ ఏఓ అలిగ్జాండర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా లంకాదహన మహోత్సవం

- లంకాదహనాన్ని ప్రారంభించి ఉత్తరాధికారి కరిబసవరాజేంద్రస్వామి - వేలాది మంది భక్తులతో కిక్కిరిసిన గవిమఠం ఆవరణం
- అశ్వవాహనంపై విహరించిన చంద్రమౌళీశ్వరస్వామి - కనువిందు చేసిన ఆకాశంలో బాణాసంచా రంగుల హరివిల్లులు

చంద్రమౌళీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం, లంకాదహన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కళ్లు మిరమిట్లు గొల్పేలా సాగిన బాణాసంచా పేలుళ్లు

ఉరవకొండ, మార్చి 10 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని ప్రసిద్ధ గవిమఠ సంస్థానంలో వెలసిన చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం పాల్గుణ మాసం ఏకాదశి సోమవారం రాత్రి లంకాదహన మహోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. చంద్రమౌళీశ్వరస్వామి వారి ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించి అశ్వవాహనంపై కొలువుదీర్చిన అనంతరం గవిమఠం పీఠాధిపతి జగద్గురు చెన్నబసవ రాజేంద్ర మహాస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు కొనసాగాయి. మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ గజలక్ష్మి ముందు నడుస్తుండగా మఠానికి ఎదురుగా వున్న ఎదురు బసవన్న గుడి వరకు ఊరేగింపు నిర్వహించి లంకాదహన ప్రదేశానికి చేర్చారు. ఉత్తరాధికారి కరిబసవరాజేంద్ర స్వామి, సహాయ కమీషనర్ కె.రాణి కలిసి లంకాదహన మహోత్సవ కార్యక్రమాన్ని బాణాసంచా వెలిగించి లాంఛనంగా ప్రారంభించారు. రాత్రి 8 గంటల సమయంలో ప్రారంభమైన లంకాదహన కార్యక్రమం దాదాపు అర గంటపాటు నేత్రపర్వంగా కొనసాగింది. వివిధ రకాల బాణాసంచాను భక్తుల, వీక్షకుల కేరింతలు, హర్షధ్వానాల నడుమ పేల్చారు. కళ్లు మిరమిట్లుగొలిపే కాంతులతో ఆకాశంలో బాణా సంచా పేలుళ్లతో రంగు రంగుల హరివిల్లులు ఏర్పడగా వాటిని తిలకించిన భక్తులు మంత్రముగ్ధులవుతూ మోబైల్ ఫోన్లలో చిత్రీకరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా యుపీఎస్ సీఐ బి.మహానంది, ఎస్ఐ పి.జనార్ధననాయుడు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. అగ్నిమాపకశాఖ అధికారి భీమలింగయ్య సిబ్బందితో అగ్నిమాపక వాహనాన్ని సిద్ధంగా ఉంచుకొని ముందుజాగ్రత్త చర్యలు చేపట్టారు. అనంతరం సరస్వతి నాట్య కళామండలిచే నవరత్నములు నాటకం జరుగగా అందరినీ ఆకట్టుకొంది. ఈ కార్యక్రమంలో గవిమఠం ఏజెంట్ పి.రాజన్నగౌడ్, అర్చకులు విరుపాక్షిస్వామి, మఠం సిబ్బంది, వీరశైవ సంక్షేమ సమాజం బాధ్యులు, భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రత్యేక శ్రద్ధతో అర్జీలు పరిష్కరించండి

- స్వచ్ఛతాహిలో ప్రజలను భాగస్వాములు చేయాలి - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయి జిల్లా, మార్చి 10, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్) ద్వారా వచ్చే అర్జీలను అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్‌సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్, అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయసారథి,పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొని ప్రజల నుంచి 218 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాలి. ఈనెల 15వ తేదీన జరిగే స్వచ్ఛత కార్యక్రమం నందు స్వచ్ఛ ఆంధ్ర థీమ్ కాన్సెప్ట్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నివారించాలని, కాగితం లేదా ఇతర ప్లాస్టిక్ ఉత్పత్తులను చెత్త వేయకుండా ఉండండి అనే వినాదాలతో కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల హెచ్ ఓ డి లు గ్రామస్థాయి, మండల స్థాయి బృంద సమావేశాన్ని నిర్వహించి, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ గురించి సూచనలు ఇవ్వాలని, తగిన పునర్వినియోగ ప్రత్యామ్నాయాలను ప్రదర్శించాలన్నారు. అందరూ హెచ్‌ఓడిలు శనివారం మీ కార్యాలయాల్లో స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాలి ఆదేశించారు. జిల్లాలోని అందరూ మండల ప్రత్యేక అధికారులు మీ మండలాల్లో జిఎస్‌డబ్ల్యూఎస్, పి4 సర్వేను పర్యవేక్షించాలని, ఎంఎస్ఎంఇ సర్వే పురోగతిని కూడా పర్యవేక్షించాలితెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మావతి,ఎపిఎంఐపి పిడి సుదర్శన్, సిపిఓ విజయ్ కుమార్, ల్యాండ్ సర్వే ఎడి విజయశాంతి భాయ్, ఎల్‌డిఎం రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, డిసిహెఓ తిపేంద్ర నాయక్, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి, శివరంగ ప్రసాద్, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్స్ శాఖ అధికారి రామకృష్ణ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మల్లికార్జునయ్య, జిల్లా క్రీడల శాఖ అధికారి ఉదయ్ కుమార్, జెడ్ .ఎమ్.సహాని సోని, గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్, సుధాకర్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ, ఫిరోజ్ బేగం , ఐసిడిఎస్‌పి వరలక్ష్మి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరి కిరణ్, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద, ఎస్ సి పి ఆర్ మురళి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి సహదేవ, ఆర్ అండ్ బి ఎస్‌సిఈ సంజీవయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"

- చట్టపరిధిలో విచారించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చిన జిల్లా ఎస్‌పి

ఫిర్యాదుదారునితో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి జగదీష్

అనంతపురం కలెక్టరేట్, మార్చి 10 ప్రభాతవార్త

నిర్దిష్ట గడువులోపు చట్ట పరిధిలో అర్జీలను పరిష్కరించాలని జిల్లా ఎస్‌పి పి.జగదీష్ జిల్లాలోని పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని జిల్లా ఎస్‌పి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదీదారులు అర్జీలను అందజేసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఫిర్యాదీదారులు ఇచ్చిన అర్జీలను స్వయంగా స్వీకరించి, వారి అర్జీలను పరిశీలించి, చట్ట పరిధిలో సమస్య లను పరిష్కరిస్తామని అర్జీదారులకు జిల్లా ఎస్‌పి భరోసా కల్పించారు. సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలను నిర్ణీత గడువు లోపు చట్ట పరిధిలో విచారించి పరిష్కరించాలన్నారు. పోలీస్‌స్టేషన్లకు, కార్యాలయాలకు వివిధ సమస్యలపై వచ్చే అర్జీదారుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించా లన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారం కోసం తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను పోలీస్ ప్రధాన కార్యాలయంలోని పిజిఆర్ఎస్ సెల్‌కు పంపాల న్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదన్నారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, తదితర పలు సమస్యలతో మొత్తం 61 అర్జీలు అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పితో పాటు అదనపు ఎస్‌పి డి.వి.రమణమూర్తి, మహిళా డిఎస్‌పి ఎస్ మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

అక్కమాంబ ఆలయ అధ్యక్షురాలిగా పద్మావతి ఖరారు

కళ్యాణదుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆమోదం. హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు...

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 10 ప్రభాతవార్త:

అధ్యక్షురాలిగా ఎంపికైన పద్మావతి

మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న శాసనసభ్యులు ఇప్పటికే కీలకమైన మార్కెట్ యార్డు ఛైర్మెన్ కూడా బిసి మహిళకు అవకాశం ఇచ్చారు. ప్రస్తుతం అమ్మవారి ఆలయ ఛైర్మెన్ ఇవ్వడం విశేషం. కళ్యాణదుర్గం నియోజకవర్గం ఆరాధ్యదైవం అక్కమాంబ ఆలయ ఛైర్మెన్‌గా జి.పద్మావతి ఖరారు అయ్యారు. ఈ మేరకు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సంచలన నిర్ణయం తీసుకుని ఆమోదించారు. కళ్యాణదుర్గం మరియు అక్కమాంబ ఆలయ చరిత్రలో ఇది ఒక చరిత్రే అని చెప్పవచ్చు. ఇప్పటి వరకు ఓ మహిళ ఛైర్మెన్ కావడం ఇదే ప్రథమం. ఇలాంటి సంచలన నిర్ణయాలు తీసుకున్న ఎమ్మెల్యేకి ప్రజల నుండి ప్రశంసలు అంతున్నయి. తనకు అవకాశం వస్తుందని కలలో కూడా అనుకోలేదని కష్టపడితే ఫలితం ఉంటుందన్న దానికి నిదర్శనం అని పద్మావతి పేర్కొన్నారు. ఎమ్మెల్యే అమిలినేనికి రుణపడి ఉంటానని, అమ్మవారి ఆలయ అభివృద్ధికి కష్టపడి పనిచేస్తానని, ఆమె తెలియజేశారు.

కంబదూరు నూతన సిడిపిఓగా రాధమ్మ బాధ్యతలు స్వీకరణ

కంబదూరు, మార్చి 10, ప్రభాతవార్త

కంబదూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓగా సోమవారం రాధమ్మ నూతనంగా బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న వనజ అక్కమ్మ పదోన్నతి పై వెళ్లడంతో ఆమె స్థానంలో శెట్టూరు గ్రేడ్ 1 సూపర్వైజర్ గా పనిచేస్తున్న రాధమ్మకు జిల్లా ఉన్నత స్థాయి అధికారులు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు ఆమె కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తానని తెలియజేశారు. కార్యాలయ సిబ్బంది నూతన సిడిపిఓ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు శిక్షణ కార్యక్రమం

కళ్యాణదుర్గం, మార్చి 10 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు మూడు రోజులపాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి వెంకట ప్రతాపరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రుణాలు అందించే బ్యాంకు మేనేజర్లు, ఎల్డీఎం బ్యాంకు అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నూతన పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

రెండు బైకులు ఢీ తీవ్ర గాయాలైన ఇద్దరిని ఆస్పత్రికి తరలింపు

బ్రహ్మసముద్రం.మార్చి 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని గెంచిరెడ్డి పల్లి గ్రామము వద్ద సోవారం ఉదయం ఇద్దరు బైక్ లపై వెళుతూ ఢీకొన్న సంఘట నచోటు చేసుకొన్నది .వివరాలలోకి వెళితే కళ్యాణ దుర్గం పట్టణానికి చెందిన ప్రశాంత్ గుమ్మగట్ట మండలం తాటచెర్ల గ్రామము నందు బి.పి.యం.గా.పనిచేయు చుండగా డ్యూటీ నిమిత్తం బైక్ పై వెళుతుండగా నాగిరెడ్డి పల్లి గ్రామము నకుచెంది న కురుబ చెన్నకేశవ కళ్యాణదుర్గం వైపు పోతు ఇద్దరు గొంచి రెడ్డి పల్లి ఊరు చివర ఢీకొన్న సంఘట జరిగింది ఇద్దరు తీవ్ర గాయాలపాల వ్వగా వారిని అనంత పురం ప్రైవేటు ఆసుపత్రులలోజాయిన్ అయ్యారు బ్రహ్మ సముద్రము పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం పంపిణీ చేయాలి...

కణేకల్లు, మార్చి 10 ప్రభాతవార్త:

మధ్యాహ్నభోజనాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనంను పంపిణీ చేయాలని ప్రగతిశీల విద్యార్థి సమైక్య జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం బొమ్మనహాళ్ మండలంలో ఉన్నటువంటి సింగేపల్లి గ్రామంలో ప్రభుత్వ ఎంపియుపి లో మధ్యాహ్న భోజనాన్ని ఆయన తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తినే మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేదన్నారు. టీచర్లు కూడా సపరేట్‌గా వండుకొని తింటున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని చెప్పి నాణ్యతలేని బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారన్నారు. దీనివల్ల విద్యార్థులు తినే భోజనంలో నాణ్యతలేని కారణంగా విద్యార్థులు తినడానికి ఇష్టపడకుండా నాసిరకం బియ్యంతో వండుతున్నారన్నారు. కానీ ప్రతి స్కూల్ యాజమాన్యం మాత్రం స్కూలులో ఎంతమంది ఉంటే అంతమందికి అటెండెన్స్ వేసి బిల్స్ పెట్టుకొని కాసులను సొమ్ము చేసుకుంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు పేద, బడుగు, బలహీన వర్గాలకు చదువు చెబుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం హామీలు ఇస్తూ నేడు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల నాసిరకం బియ్యంతో అన్నం పెట్టడం దుర్మార్గమన్నారు. జిల్లాలో ఉన్నటఉువంటి విద్యా అధికారులు బొమ్మనహాళ్ మండలంలోని సింగేపల్లి గ్రామంలో ఉన్నటువంటి ఎంపియుపి స్కూల్‌లో డొక్కా సీతమ్మ మద్యాహ్న భోజన పథకాన్ని విచారణ జరపాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తోందన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల, కణేకల్లు మండల అధ్యక్షులు బాబా ఫకృద్దీన్, కార్యదర్శి మహీంద్రా, గంగరాజు, ఆనంద్ రాజు, శర్మన్ తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువత పోరును జయప్రదం చేయండి

శెట్టూరు, మార్చి 10ప్రభాతవార్త.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమంత రాయుడు

విద్యార్థులు,నిరుద్యోగుల జీవితాలను అంధకారంలోకి నెట్టేసిన ఈ కూటమి ప్రభుత్వ వైకరిని నిరసిస్తూ.. విధ్యార్థులకు, నిరుద్యోగులకు అండగా నిలుస్తూ మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ శ్రీ జగన్మోహన్ రెడ్డి.పిలుపు మేరకు ఈనెల 12న మన అనంతపురం జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువత పోరు కార్యక్రమంలో శెట్టూరు మండల వ్యాప్తంగా వున్న అన్ని గ్రామాలలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,ప్రజాప్రతినిధులు ,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు నిరుద్యోగులు,యువకులు,కార్యకర్తలు ప్రజలు పెద్దఎత్తున పాల్గొని ఈ కార్యక్రమంను జయప్రదం చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమంత రాయుడు కోరారు.

యువతపోరు (ఫీజుపోరు) పోస్టర్లను ఆవిష్కరించిన వైకాపా నాయకులు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు..

రాయదుర్గం, మార్చి 10 ప్రభాతవార్త:

పట్టణంలోని మెట్టు గోవిందరెడ్డి క్యాంపు కార్యాలయంలో యువతపోరు (ఫీజుపోరు)పోస్టర్లను సోమవారం వైయస్ఆర్‌సిపి నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, వైకాపా కౌన్సిలర్లు, నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన జిల్లా కేంద్రంలో వైయస్ఆర్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఫీజుపోరు(యువతపోరు) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పేద విద్యార్థుల పై చంద్రబాబు ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఫీజు రియంబర్స్‌మెట్ బకాయిలు పెండింగ్‌లో పెట్టిందన్నారు. విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుకోందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఫీజులు కట్టకపోవడంతో కాలేజీ నుండి కళాశాల యాజమాన్యలు వెళ్లగొడుతున్నారని, గత విద్యార్థులను సైతం ఇంజనీర్లను, డాక్టర్లను చేసిన ఘనత స్వర్గీయ వైయస్ఆర్‌కే దక్కిందన్నారు. విద్యార్థి దీవెన, వసతి దీవెన పథకాలకు వైయస్ఆర్‌సిపి ప్రభుత్వం రూ.18వేల కోట్లు ఖర్చు చేసినట్లు గుర్తు చేశారు. టోఫెల్, బైజుస్ లాంటి కార్పొరేట్ చదువులను సైతం అన్లైన్‌లో ఉచితంగా చదువులు అందించిందన్నారు. కూటమి ప్రభుత్వంలో మెడికల్ కాలేజీల ప్రైవేట్ పరం అయ్యాయని, నాడు జగన్ హయాంలో రూ.8వేల కోట్లతో 17మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి విద్యార్థుల ఫీజు రియింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబునాయుడు యువతకు ఇచ్చిన హామీలను పట్టించుకోవడం లేదని, పేద విద్యార్థులు మరియు యువతకు కొరకు వైయస్ఆర్ తరుపున పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల కన్వీనర్లు మేల శ్రీనివాసులు, రాయంపల్లి రామాంజినేయులు, గొల్లపల్లి కాంతరెడ్డి, మున్సిపల్ ఛైర్పర్సన్ పొరాళ్ల శిల్ప, వార్డు కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆదుకుంటానని చెప్పి అక్రమ అరెస్టులకు పాల్పడడం సిగ్గుచేటు... సిఐటియు

రాయదుర్గం రూరల్, మార్చి 10 ప్రభాతవార్త:

తహాసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు.

ఎన్నికలకు ముందు మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంగన్వాడీలు ఏదైతే 26వేల రూపాయలు వేతనం పెంచాలని అడుగుతున్నారో ఆ వేతనం పెంచే బాధ్యత మా కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పినటువంటి ఈ ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా ఆదివారం రోజు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని చలో విజయవాడ కార్యక్రమానికి బయలుదేరిన అంగన్వాడీ వర్కర్లను రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడిక్కడ అరెస్టులు చేయడం, అక్రమ నిర్బందాలు చేయడం, హౌస్ అరెస్టులు చేయడం దేనికి సంకేతమో రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున డిమాండ్ చేశారు. సోమవారం అంగన్వాడీల అక్రమ అరెస్టులకు నిరసనగా పట్టణంలోని ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ వర్కర్లతో కలిసి స్థానిక తహాసీల్దార్ కార్యాలయం వద్ద గంటపాటు బైఠాయించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించి తహసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందించారు. అనంతరం మల్లికార్జున మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అంగన్వాడీలను తీవ్రంగా క్షోభకు గురిచేసిందని, మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంగన్వాడిల సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని చెప్పి, అధికారంలోకి రాగానే అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ, వారి హక్కులను అడగడం కోసం విజయవాడకు వసేనత అక్రమ అరెస్టులు, నిర్బందాలు, హౌస్ అరెస్టులు చేయించడంలో ఇక జగన్ ప్రభుత్వానికి మీ ప్రభుత్వానికి తేడా ఏముందని ప్రశ్నించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, గ్రాట్యూటిని అమలు చేయాలని, మిని సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, హెల్పర్లకు ప్రమోషన్లు కల్పించాలనిఅన్ని యాప్‌లను కలిపి ఒకే యాప్‌గా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కారానికి చోరవ చూపాలని, లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్లు చేస్తున్న ధర్నాకు సిపిఎం సీనియర్ నాయకులు ఎన్.నాగరాజు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం.మల్లికార్జునలు తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి మేరీ, సెక్రటరీ లీడర్లు చంద్రకళ, కృష్ణవేణి, మెహ్రూన్, రుద్రమ్మ, మల్లక్క, రాధిక, శోభ, ఉల్లిగమ్మ, అనురాధ, రుద్రమ్మ, రూప, లలిత, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

యువత పోరును విజయవంతం చేయండి

- పోస్టర్లను విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే వైవిఆర్

యువత పోరు పోస్టర్లను విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వైవిఆర్

గుంతకల్లు, మార్చి 10 ప్రభాతవార్త

ఈ నెల 12న అనంతపురం కలెక్టరేట్ కార్యాలయం వద్ద తలపెట్టిన యువత పోరును విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం క్యాంప్ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన యువత పోరు పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజు రియంబర్స్‌మెంట్ పథకాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. 9 నెలల కాలంలో ఏ ఒక్కరికి ఉద్యోగం రాకపోగా, మాయ మాటలతో కూటమి నాయకులు కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. మంత్రి నారా లోకేష్ రెడ్‌బుక్ పేరుతో అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వాములైన ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ హామీలపై దృష్టి సారించాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యువత పోరు ప్రభుత్వానికి చెంపపెట్టు కావాలని, కార్యక్రమానికి వేలాదిగా యువత తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఎన్.భవాని, వైస్ చైర్పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఎస్.వి.ఆర్ మోహన్, కౌన్సిలర్లు సుమో భాషా, కుమారి, నీలావతి, పట్టణ అధ్యక్షుడు ఖలీల్, మండల అధ్యక్షులు రాము, యువజన విభాగం అధ్యక్షులు అబ్దుల్ బాసిద్, నాయకులు నారప్ప, సాయిపోగు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందచేస్తున్న దృశ్యం

చిలమత్తూరు, మార్చి 10 ప్రభాతవార్త

చిలమత్తూరులోని కెజిబివి పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు, ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్ శెట్టిపి జయచంద్రారెడ్డి సౌజన్యంతో పాటు చిలమత్తూరు యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో కెజిబివి పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యుటిఎఫ్, ఆత్మీయ ట్రస్ట్ చేసిన సేవలను కొనియాడారు. ముఖ్యంగా కరోనా సమయంలో అందించిన సేవలు మరువలేనివన్నారు. విద్యార్థి దశ నుండే సేవా భావాన్ని అలవర్చు కోవాలని జయచంద్రారెడ్డి లాగా సేవా కార్యక్రమాలు చేయాలని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు పి.శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి జి.లక్ష్మీపతి, వి.శ్రీనివాసులు, ఎన్.నంజప్ప, పి.సురేష్‌కుమార్, అలీముల్ల, వి.అనిల్‌కుమార్, శంకర్‌నారాయణ, జగదీష్, విజయకుమార్, నవీన్, ముత్యాలప్ప, యుటిఎఫ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం

చిలమత్తూరు, మార్చి 10 ప్రభాతవార్త

ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

మండలంలోని చాగలేరు పంచాయితీ పెద్దిరెడ్డివల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ కార్యకర్త శివప్ప అనారోగ్యం కారణంగా మృతి చెందారు. దీంతో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు టిడిపి మండల కన్వీనర్ రంగారెడ్డి పెద్దిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లి శివప్ప కుటుంబాన్ని పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. అధైర్యపడవద్దని పార్టీ అండగా వుంటుందని వారికి ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బేకరి గంగాధర్, రాష్ట్ర ఎస్‌సి సెల్ అధ్యక్షులు డీలర్ అశోక్, ఆయకట్టు ఆనంద్, సత్యనారాయణ, రామ్మోహన్, ఆదినారాయణ, బాలాజీ,. నరసింహప్ప, షేక్, ఆదినారాయణ, చిన్న గంగాధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

చోళసముద్రంలో మామిడిచెట్లు అగ్నికి ఆహుతి

లేపాక్షి, మార్చి 10 ప్రభాతవార్త

మామిడి చెట్లు కాలిన దృశ్యం

లేపాక్షి మండలం చోళసముద్రం గ్రామ సమీపంలో సిపిఐ శివప్పకు చెందిన మామిడి చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. గుర్తుతెలియని వ్యక్తులు ఎండు గడ్డికి నిప్పు పెట్టడంతో కంచెకు వేసిన కల్లకు నిప్పు అంటుకొని దాదాపు 25 మామిడి చెట్లు కాలి పోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తనకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని తహశీల్దార్ సౌజన్యలక్ష్మికి ఆయన వినతిపత్రం అందచేశారు.

చెత్త నుండి సంపద తయారీపై విస్తృతంగా అవగాహన కల్పించండి

- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి(కల్చరల్), మార్చి 10, ప్రభాతవార్త

ఆర్గానిక్ వర్మీ కంపోస్ట్ స్టాల్స్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

చెత్త నుండి సంపద తయారీ కేంద్రం గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో, జిల్లా పంచాయితీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, గోరంట్ల గ్రామపంచాయతీ ఆర్గానిక్ వర్మీ కంపోస్ట్ స్టాల్స్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సమత, జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు, ఆర్టికల్చర్ అధికారి చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వర్మి కంపోస్టు ప్రతి రైతు తిలకించాలని తెలిపారు. ఇంటింటి నుండి చెత్తను సేకరించి, తడి చెత్త ద్వారా వర్మీ కంపోస్టు ఎరువును తయారు చేస్తారని, ఈ ఎరువు తిరిగి మన ఇండ్లలో చెట్లకు, పొలాలో పంటలకు వినియోగించబడుతుందన్నారు. దీని వలన గ్రామం శుభ్రంగా ఉండడమే కాకుండా ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించబడుతుంని, పర్యావరణ సంరక్షణ, సంపద సృష్టించబడుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో గోరంట్ల గ్రామపంచాయతీ ఆర్గానిక్ వర్మీ కంపోస్ట్ ప్రతినిధులు, గణేష్ సానిటరీ మేస్త్రి, సంజీవ్ నాయక్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మౌళిక వసతుల కల్పనకై ధర్నా

సిపిఎం నాయకులు ధర్నా చేస్తున్న దృశ్యం

గుత్తి, మార్చి 10 ప్రభాతవార్త

గుత్తి పట్టణ శివారు ప్రాంతంలోని వీరారెడ్డి కాలనీలో మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ కాలనీలో రోడ్లు, వీధిలైట్లు, డ్రైనేజీ, స్పాట్ డెలివరీ ట్యాంకు, తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం కమిషనర్ జబ్బార్‌మియాకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి నిర్మల, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో ప్రవేశానికి దరఖాస్తులు

గుత్తి, మార్చి 10 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో 1వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మల్లిసాబ్ తెలిపారు. ఈ మేరకు ఆసక్తి వున్న వారు ఈనెల 21వ తేదీ లోపు తమ దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా సమర్పించాలన్నారు. వివరాలకు కేంద్రీయ విద్యాలయం వెబ్‌సైట్‌ను చూడాలని ఆయన తెలియచేశారు.

శీతల గిడ్డంగి లేక ఇబ్బందుల్లో రైతులు

పై కప్పు లేని శీతల గిడ్డంగి

సత్య సాయి జిల్లా వైద్యము మార్చి 10 ప్రభాతవార్త

పుట్టపర్తి నియోజకవర్గం లోని నల్లమాడ మార్కెట్ యార్డ్ అనుసంధానమైన కొత్తచెరువు మార్కెట్ యార్డులో రైతులు ఉత్పత్తి చేసిన పంటను భద్రపరచుకునే ప్రధాన వనరు అయిన శీతల గిడ్డంగులు నిర్వహణలో నిర్లక్ష్యంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. నిధుల కొరత, అధికారుల నిర్లక్ష్యం, పనుల నిలిచిపోవడం కారణంగా గిడ్డంగులు పూర్తి స్థాయిలో ఉపయోగించుకునే పరిస్థితిలో లేవు.కొత్త చెరువు మార్కెట్ యార్డు పరిధిలోని శీతల గిడ్డంగి నిర్మాణం అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం 201617లో రూ. 90 లక్షల నిధులతో ప్రారంభమైంది. అయితే, దాదాపు పదేళ్లు గడిచినా పూర్తి కాకపోవడం రైతులకు తలనొప్పిగా మారింది. అర్ధాంతరంగా పనులు ఆగిపోవడంతో గిడ్డంగికి పైకప్పు లేకుండా వదిలేశారు.ఈ విధంగా కొనసాగితే ఇప్పటికే నిర్మించిన భవనం శిథిలావస్థకు చేరే అవకాశం ఉంది" దీని ఫలితంగా రైతులు తమ పంటలను నిల్వ చేయలేక దళారుల వలలో పడుతున్నారు.రైతులకు ఎదురవుతున్న ప్రధాన సమస్యలు:సరైన నిల్వలేక పంటలు త్వరగా పాడైపోతున్నాయి. పంట నష్టపోతున్నాము, నిల్వలేమితో తక్కువ ధరకు పంటను అమ్ముకోవాల్సి వస్తోంది , ఆర్థికంగా కష్టాలు పడుతున్నాము.నిధులు మంజూరు కాని పరిస్థితి కొనసాగుతుంది. ప్రభుత్వం నిర్లక్ష్యధోరణి వీడాలి అన్నారు.రైతులు ఈ సమస్యను ప్రభ్నుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు రైతు సంఘాలతో కలిసి వినతిపత్రాలు సమర్పించడానికి సిద్ధమవుతున్నారు.దీనిపై తక్షణమే స్పందించి, నిధులు విడుదల చేసి, పనులను వేగంగా పూర్తి చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు."రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చొరవ చూపకపోతే, మరింత తీవ్ర సంక్షోభం ఎదురవ్వాల్సిందే," అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై కొత్తచెరువు మార్కెట్ యార్డు కార్యదర్శి ఆనంద్ బాబు ను వివరణ కోరగా ఆయన స్పందిస్తూ - "ఇంకా రూ. 30 లక్షల నిధులు అవసరం. తగిన నిధులు రాకపోవడంతో పనులు నిలిచిపోయాయి. నిధులు మంజూరు అయ్యే వరకు పైకప్పు వేయలేం అని పేర్కొన్నారు.మార్కెట్ యార్డ్ పరిధిలోనే రూ. 150 లక్షల నిధులతో 20 వ్యాపార సముదాయ షాపింగ్ రూములు నిర్మించాలని నిర్ణయించినా, టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. ఈ ప్రాజెక్టు కూడా ఇంకా నిలిచిపోయినదే. త్వరలోనే మళ్లీ టెండర్లను పిలవనున్నట్లు ఆయన తెలిపారు.

ద్వితీయ ఇంటర్ పరీక్షకి 103 మంది విద్యార్థులు గైర్హాజరు.

కొత్తచెరువు మార్చి 10 ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లాలో సోమవారం జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షకు 6339 మంది విద్యార్థులు కు గాను 6236 నంది విద్యార్థులు హాజరయ్యారు 103 మంది విద్యార్థులు గైరహాజ రయ్యారు అలాగే ఒకేషనల్ విద్యార్థుల్లో 1144 మంది విద్యార్థులకు గాను 1107 మంది విద్యార్థులు హాజరయ్యారు 37 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు ముదిగుబ్బ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని డి ఐ ఈ

03ATP10_03ATP10.qxd 10-03-2025 PM 11:18 Page 1

ఫీజు రీయెంబర్స్‌మెంట్ లేదూ..నిరుద్యోగ బృతి లేదు..

- ఈ నెల 12న యువతపోరును విజయవంతం చేద్దాం

- వైసిపి నాయకులు సాకే శైలజానాథ్, మాజీ ఎంపి తలారి రంగయ్య

శింగనమల, మార్చి 10 ప్రభాతవార్త

విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో చేపట్టనున్న యువతపోరును విజయవంతం చేసి కూటమి ప్రభుత్వానికి హెచ్చరికలు పంపుదామని, మాజీ మంత్రి, వైసిపి నాయకులు సాకే శైలజానాథ్, మాజీ ఎంపి తలారి రంగయ్య, సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో యువతపోరు పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 12న నిర్వహించనున్న యువతపోరు కార్యక్రమం కూటమి ప్రభుత్వానికి హెచ్చరికగా ఉండాలన్నారు.

యువతపోరు పోస్టర్లను విడుదల చేస్తున్న వైసిపి నేతలు

సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నేత సాకే శైలజానాథ్

చంద్రబాబు నాయకత్వంలో కూటమి అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్నా ఒక్క హామీని కూడా నెరవేర్చ లేద న్నారు. అంతకు ముందు డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి, వైఎస్ఆర్ విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, పెద్ద ఎత్తున వైకాపా నా య కులు వాసవి కళ్యాణ మండపానికి చేరుకున్నారు. యువత పోరు కార్యక్రమా నికి 12న ఉదయం 10 గంటలకు జిల్లాకేంద్రంలోని జడ్పి కార్యాలయం వద్ద నుంచి ర్యాలీ ప్రారంభమై కలెక్టరేట్ వరకు కొనసాగుతుందని, ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైసిపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొ నాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు నార్పల సత్యనారాయణరెడ్డి, బొమ్మన శ్రీరామిరెడ్డి, గార్లదిన్నె నారాయణరెడ్డి, తరిమెల వంశీగోకుళరెడ్డి, నార్పల రఘునంద నరెడ్డి, ఎంపిపి యోగేశ్వరి, గార్లదిన్నె నరేందర్‌రెడ్డి, శ్రీనివాసులు నాయక్, నర్సయ్య, రవి నాయక్, గార్లదిన్నె నాగరాజు, ఓబిరెడ్డి, పుట్లూరు విష్ణు నారాయణ, బికె ఎస్ మల్లికార్జున, రామ్మోహన్‌రెడ్డి, చెన్నంపల్లి శ్రీకాంత్‌రెడ్డి, నాగలింగారెడ్డి, కాటమయ్య, నవీన్, బెస్త ప్రసాద్, వరకూటి కాటమయ్య, చింటు, మునీ ంద్ర, వెంకటప్ప, ప్రభాకర్, ఆ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అన్న తిప్పేస్వామి నుండి ప్రాణహాని

- జిల్లా ఎస్పీకి తమ్ముడు గంగాధర్ ఫిర్యాదు

అనంతపురం కల్చరల్, మార్చి 10 ప్రభాతవార్త

ఉమ్మడి ఆస్తిగా ఉన్న భూమిని గత 25 సంవత్సరాలకు పైగా అనుభవించడమే కాకుండా తనకు వాటా ఇవ్వనని తన అన్న తిప్పేస్వామి బెదిరిస్తున్నాడని తమ్ముడు గంగాధర్ సోమవారం ఎస్పీకి ఫిర్యాదు చేశాడు. రాయ దుర్గానికి చెందిన షీలా చంద్రశేఖర్ అనే వ్యక్తిని అడ్డుపెట్టుకొని అన్నావదినలు జట్టి నాగవేణి, తిప్పేస్వామి తనను నానా దుర్భాషలాడుతూ.. భయపెడుతున్నారని గంగాధర్ బాబు జిల్లా పోలీసుల వద్ద వాపోయాడు. సోమవారం అనంతపురంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో తనకు, తనభార్యకు ప్రాణహాని ఉందని, ఉమ్మడి ఆస్తిలో సమాన వాటా కల్పించాలని జిల్లా ఎస్పీని వేడుకొంటూ వినతిపత్రం సమర్పించాడు. జిల్లా పోలీసులు తనకు న్యాయం చేయాలని గంగాధర్ కోరారు.

పథకం అమలులో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే చర్యలు తప్పవు

- పామిడి 5వ వార్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈఓల విచారణ

- డొక్కా సీతమ్మ మద్యాహ్నా బడి పథకాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

పామిడి, మార్చి 10 ప్రభాతవార్త

డొక్కా సీతమ్మ మద్యాహ్నా బడి పథకం అమలులో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే చర్యలు తప్పవని ఎంఈఓ-1 జయానాయక్, ఎంఈఓ-2 సత్యనారాయణ ఏజెన్సీ నిర్వాహకులను హెచ్చరించారు. చాలీచాలని బోజనంతో ఆర్దాకలితో అలమటిస్తున్న విద్యార్థులు..విద్యార్థుల కడుపు కొడుతున్న మద్యాహ్నా బోజన పథకం నిర్వా హకులు.. ఒకానొకరోజు విద్యార్థులకు బిస్కెట్లను అందజేసిన హిందీ టీచర్.. పామిడి 5వ వార్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాగోతం అంటూ శనివారం 'వార్త' లో ప్రచురితమైన కథనానికి స్పందించిన ఎంఈఓ-1 జయా నాయక్, ఎంఈ ఓ-2 సత్యనారాయణ సోమవారం పాఠశాలను సంద ర్శించి డొక్కా సీతమ్మ మద్యాహ్నా బడి పథకం నిర్వాహణను పరిశీలి స్తూ విద్యార్థులను విచారిం చారు. పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు ఎంతమంది.. ఎంతమందికి బోజనం తయారు చేయిస్తున్నారు.. అందరూ బోజనం చేస్తారా.. ఎవరైనా బోజనానికి తమ గృహాలకు వెళ్తారా.. అంటూ హెచ్ఎం శ్యామలను అడిగి తెలుసుకుంటూ ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా డొక్కా సీతమ్మ మద్యాహ్నా బడి పథకాన్ని అమలు చేస్తోందని అందువల్ల పథకాన్ని పకడ్బ ందీగా అమలును అనునిత్యం పర్యవేక్షించే బాధ్యత మీపై ఉందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన రుచికరమైన బోజనాన్ని విద్యార్థులకు సరిపడ వడ్డించాలని నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నట్లు మం జోసారి ఫిర్యాదు వస్తే చర్యలకు ఉపక్రమిస్తామని ఏజెన్సీ నిర్వాకులను ఆదేశించారు.

డొక్కా సీతమ్మ మద్యాహ్నా బడి పథకం నిర్వాహణను పరిశీలిస్తున్న ఎంఈఓలు

డొక్కా సీతమ్మ మద్యాహ్నా బడి పథకం నిర్వాహణను పరిశీలిస్తున్న ఎంఈఓలు

అభ్యంతరాలకు 490 దరఖాస్తులు

- ముగిసిన అభ్యంతరాలు స్వీకరణ గడువు

దరఖాస్తులను పరిశీలిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, మార్చి 10 ప్రభాతవార్త

విద్యాశాఖ నూతనంగా తయారుచేసిన ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితా అభ్యంతరాలు స్వీకరణ గడువు సోమవారంతో ముగిసిందని డీఈవో ఎం. ప్రసాద్ బాబు తెలిపారు. విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలు మేరకు తయారుచేసిన ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితాను ఈ నెల మూడవ తేదీ అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి వెబ్ సైట్ లో అప్లోడ్ చేశామని, ఆ సీనియారిటీ జాబితా పై అభ్యంతరాలు స్వీకరణకు ఈనెల నాలుగో తేదీ నుండి పదో తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు గడువు ఇచ్చామని, అభ్యంతరాలు స్వీకరణకు జిల్లా సైన్ సెంటర్లో ప్రత్యేక కౌంటర్‌ను కూడా ఏర్పాటు చేశామని, గడువు ముగిసే నాటికి మొత్తం 490 దరఖాస్తులు వచ్చాయని, అందులో 117 పరిష్కరించడం జరిగిందని, మిగిలిన అభ్యంతరాల దరఖాస్తులను కూడా రెండు రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు. తర్వాత కమిషన్ ఆదేశాల మేరకు తదుపరి చార్యలు తీసుకుంటామని తెలిపారు.

మీ సేవ ఆపరేటర్లకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్.

పుట్టపర్తి, మార్చి 10 ప్రభాతవార్త రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సత్య సాయి జిల్లా పర్యటనలో సందర్భంగా మీ సేవ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాను మూర్తి, అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి పప్పూరు లక్ష్మీనారాయణ జిల్లా కార్యవర్గ సభ్యుడు కదిరి ఆనంద్ మరి కొంతమంది మీ సేవ ఆపరేటర్లు జిల్లా పర్యటనకు వచ్చినటువంటి లోకేష్ బాబును కలిసి మీసేవ ఆపరేటర్ల సమస్యల గురించి మంత్రికి వినతి పత్రం ద్వారా వివరించారు. ఐటి శాఖ మంత్రి లోకేష్ మాట్లాడుతూ మీ సేవలు ఎక్కడికి వెళ్ళవు మీసేవ ఆపరేటర్లకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తెలియజేశారు. మీ ఆపరేటర్లు అసోసియేషన్ కాటంనేని భాస్కర్ ఐఏఎస్ కలవమని చెప్పాను కదా మీరు ఎందుకు కలవలేదని ప్రశ్నించారు. అందుకు మీసేవ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానుమూర్తి బదులిస్తూ సార్ ఆల్రెడీ కలిసాము కాటమనేని భాస్కర్ వారు కూడా మీతో మాట్లాడదామని సమస్యని తమరి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అందుకనే తమరుతో డైరెక్ట్ కలసి మా సమస్యలు చెప్పుకోవడానికి సమయం ఇవ్వాలని యూని యన్ నాయకులు కోరగా అందు కు స్పందించిన ఐటీ శాఖ మం త్రి లోకేష్ మాట్లాడుతూ వారి సెక్రటరీ కి మీ సేవలో పై వెం టనే సమావేశం ఏర్పాటు చేయాలని అక్కడే ఉన్న అధికా రులకు తెలియజేశారు. త్వర లో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రితో యూనియన్ సభ్యులతో సమా వేశం ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయి. కదిరి పట్టణంలో ఐటీ శాఖ మం త్రితో కలిసి వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన మీసేవ ఆనంద్ ను పూల మాలతో సత్కరించి మీ సేవకు ఎటువంటి ఇబ్బంది లేకుండా న్యాయం చేస్తా మని ఐటి శాఖ మంత్రి లోకేష్ భరో సా ఇవ్వడం జరిగిందని మీసేవ ఆనంద్ తెలియజేశారు. అం దుకు రాష్ట్ర మీ సేవ యూని యన్ తరపున నాయకులు ఐటి శాఖ మంత్రి కి ధన్యవాదాలు తెలియజేశారు.

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌తో మాట్లాడుతున్న మీ సేవ ఆపరేటర్లు

పాస్‌పుస్తకాల ఖాతాకు విశిష్ట సంఖ్యను నమోదు చేయండి

- జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్

శింగనమల, మార్చి 10 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు పొలం సర్వే నెంబర్లకు ఫార్మా రిజిస్ట్రేషన్ పథకంను మొదలు పెట్టి నెల రోజులు అవుతున్నా ఇది ఆచరణలో సాధ్యం కాదని, ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ పేర్కొ న్నారు. సర్వే నెంబర్లపై విశిష్ట సంఖ్యను రిజిస్ట్రార్ చేస్తే ఖాతాలో ఉన్న మిగతా నెంబర్లు కనుమరుగయ్యే అవకాశం ఉందని, కావున ప్రభుత్వం పాసుపుస్తకాల ఖాతాకు విశిష్ట సంఖ్యను రిజిస్ట్రార్ చేయాలని ఆయన కోరారు. గతంలో రీ సర్వే వల్ల అనేక తప్పిదాలు జరిగాయని, కావున మరోసారి తప్పులకు అవకాశం లేకుండా చూడాలని సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా తహశీల్దారు బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్ర మంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి చేనేత మధు, వెంకటరెడ్డి, నారప్ప, బండి వెంకటరాముడు, రామ సుబ్బారెడ్డి, శీనా, ఆదినారాయణ, చికెన్ బాషా, మసూద్‌వలి, మధురెడ్డి, దస్తగిరి, వెంకటేష్, జయరామ్‌నాయక్, కోనప్ప, విజయ్, రామాం జినేయులు, సుంకన్న, నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నేతలు

యువత పోరును విజయవంతం చేద్దాం

జడ్పిటిసి నీలం భాస్కర్

బుక్కరాయసముద్రం, మార్చి 10 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో ఈ నెల 12న చేపట్టిన యువత పోరును విజయవంతం చేద్దామని జడ్పిటీసీ నీలం భాస్కర్ అన్నారు. సోమవారం బుక్కరా యసముద్రం మండల కేంద్రంలోని జడ్పిటీసీ చాంబర్‌ందు విలేకర్ల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగ వారు విలేకర్లతో మాట్లడుతూ కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలను మో సం చేసింది, బాబు సూరిటీ మోసం గ్యారెంటీ అనే విధాంగా పాలన ఉన్నదన్నారు. ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టి ఫీజు రీయింబ ర్స్మెంట్ బకాయిలను ఆయా కాలేజిలకు చెల్లించకుండా చేతులు ఎత్తేయడంతో పేద విద్యార్థులు ఫీజులు కట్టలేక పరీక్షలు రాయలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇవన్నీ కూటమి పార్టీలకు కనిపించవు మన పిల్లల భవిష్యత్తు కోసం ఈ మోసపూరిత ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేలా మాజి ముఖ్యమంత్రి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 12న అనంతపురం జిల్లా పరిషత్ లోని వైయస్ఆర్ విగ్రహం నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించడం జరుగు తుంది. ఈ కార్యక్ర మాన్ని విజయవంతంచేయాలని పిలుపునిచ్చారు.

జడ్పిటీసీ నీలం బాస్కర్

మానవత్వం మూర్తిభవించిన మహా మనిషి సావిత్రిబాయి పూలే

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు

నివాళులు అర్పిస్తున్న బిసి సంక్షేమ సంఘం నేతలు

అనంతపురం కల్చరల్, మార్చి 10 ప్రభాతవార్త

అవిద్య, అంటరానితనం, మూఢనమ్మకాలు, అంధవిశ్వాసాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘసంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి, ముఖ్యంగా మానవత్వం మూర్తిభవించిన మహా మనిషి సావిత్రిబాయి పూలే అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు విబి.భాస్కర్‌బాబు కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం సంఘం కార్యాలయంలో ఆమె చిత్రపటానికి బిసి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్‌బాబు మాట్లాడుతూ.. బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న తన భర్త మహాత్మా జ్యోతిబా పూలే వద్ద ఒనమాలు దిద్ది, ఉన్నత విద్య నభ్యసించి, భర్త అడుగుజాడల్లో నడుస్తూ.. చదువు నేర్పేందుకు కంకణం కట్టుకున్న తొలి భారతీయ ఉపాధ్యాయిని చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు కేశవ్ కుమార్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మనోజ్ కుమార్, విద్యార్థి విభాగం అనంతపురం నగర అధ్యక్షుడు భరత్ యాదవ్, కుమార్, విశ్వబ్రాహ్మణ నాయకులు గోపాలచారి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

రీ సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం

- తహశీల్దారు బ్రహ్మయ్య

శింగనమల, మార్చి 10 ప్రభాతవార్త

రీ సర్వేతోనే భూ సమస్యలకు పరిస్కారం లభిస్తుందని తహశీల్దారు బ్రహ్మయ్య పేర్కొ న్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో ఆయన మండల పరిధిలోని విఆర్ఓలు, సర్వేయర్లతో ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వేపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ.. పెద్ద మట్ల గొందిలో జరుగుతున్న రీ సర్వేతో ఎటు వంటి లోటుపాట్లకు తావు లేకుండా రైతులకు ఇబ్బంది లేకుండా పకడ్బందీగా సర్వే చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో రీ సర్వే డిటి పునీత్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ వెంకటరామిరెడ్డి, మండల సర్వేయర్ స్టీఫెర్ వరకుమార్, మండల పరిధిలోని విఆర్ఓలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహశీల్దారు బ్రహ్మయ్య

శ్రీబాలాజీ పీ.జీ. కళాశాలలో గ్రాస్ రూట్స్ వారి ప్రాంగణ నియామకాలు

అనంతపురం, మార్చి 10 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక రుద్రంపేట బైపాస్ ఆలమూరు రోడ్‌లో గల శ్రీ బాలాజీ ఎం.సి.ఏ కళాశాలలో గ్రాస్ రూట్స్‌కంపెనీ వారు ఎసిఓపి ప్రాసెస్ అసోసియేట్ స్థానాలకు గాను ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ఈ ప్రాంగణ నియామకాల్లో విద్యార్థులను ఆప్టిట్యూడ్ టెస్ట్ గ్రూప్ డిస్కషన్ రౌండ్ ద్వారా ఎంపిక చేయడం జరిగింది. ఇందులో దాదాపు 150 మంది విద్యార్థులు పాల్గొనగా 13 మంది ఎంపికయ్యారని వీరు బెంగుళూరులో పని చేయాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ పల్లె కృష్ణకిషోర్, డైరెక్టర్ పల్లె సింధూరరెడ్డి, ప్రిన్సిపాల్ డా.సి. మన్మథేశ్వరరెడ్డి అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని అప్పుడే భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు అందిపుచ్చుకోగలరని తెలియజేసారు. కళాశాల చైర్మన్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు విశాలమైన తరగతి గదులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ఈక్లాస్ రూమ్స్, కంప్యూటర్ లాబొరేటరీలు, లైబ్రరీ వంటి మౌలిక సదుపాయాలు ఎక్కడా లేని విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ప్రొ.శ్రీనివాసులురెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ఎం.సి.ఏ.విభాగాధిపతి కబీర్ బాషా , ఎం.బి.ఏ. విభాగాది. పతి సర్ఫరాజ్ రహీమ్ మరియు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన అభ్యర్థులతో కళాశాల ప్రతినిధులు

ఐసిడిఎస్ పిడిగా బాధ్యతలు చేపట్టిన నాగమణి

అనంతపురం కలెక్టరేట్, మార్చి 10 ప్రభాతవార్త

అనంతపురం ఐసిడిఎస్ పిడిగా నాగమణి సోమవారం బాధ్యతలు చేపట్టారు. కర్నూలు జిల్లా మంత్రాలయం సిడిపిఒగా పని చేసిన ఆమెకు ఏపిడిగా పదోన్నతి లభించింది. అనంతపురం ఐసిడిఎస్ రెగ్యులర్ పిడిగా ప్రభుత్వం ఆమెను నియమించింది. దీంతో ఆమె సోమ వారం బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌ను ఆమె మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందచేశారు. అనంతరం ఆమెకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఐసిడిఎస్ జిల్లా కార్యాలయంలోని తన చాంబర్‌కు చేరుకున్నారు. ఆమెను సీనియర్ అసిస్టెంట్లు ధనలక్ష్మి, బాబూనూరుద్దీన్, డిసిపిఒ మంజునాథ్, సోషల్ కౌన్సిలర్లు వెంకట్, రమాదేవి, డివిసి లీగల్ కౌన్సిలర్ నర్మద, డిఈఒ గీత, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఐసిడిఎస్ పిడిగా బాధ్యతలు చేపడుతున్న నాగమణి

అమ్మకపు ప్రకటన సహిత ఇ-వేలం

భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థికసేవల శాఖ.

డెట్స్ రికవరి ట్రిబ్యునల్-2, హైదరాబాద్.

1వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్-500001, ఫోన్:040-24756467

ఆర్.పి.నెం.388 ఆఫ్ 2023 తేది:06.03.2025

బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల బకాయిల వసూళ్ళ చట్టం, 1993తో చదవబడుతూ ఆదాయపుపన్ను చట్టం, 1961లోని రెండవ షెడ్యూల్ యొక్క రూల్స్ 38,52(2) క్రింద అమ్మకపు ప్రకటన.

(సిహెచ్ 1) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, (ఇంతకు పూర్వము కార్పొరేషన్ బ్యాంక్), బ్రాంచి కార్యాలయము: 4/659, చింతల రాయునిగుడి వీధి, తాడిపత్రి, అనంతపురము, ఆంధ్రప్రదేశ్-515411. ప్రాతినిధ్యము వహిస్తున్నది అధీకృత అధికారి.

సర్టిఫికేట్ హెూల్డర్.

(సిడి 1) నూతనపాటి చితంబర్, తండ్రి:శ్రీ. ఎన్. వెంకటనాయుడు, డోర్.నెం.11-512, అరవిందనగర్, అనంతపురము, ఆంధ్రప్రదేశ్-515001 మరియు డోర్.నెం. 6-5-486, శ్రీ నిలయము జస్టిస్ ఎమ్. రంగారెడ్డి ఇల్లు, 1వ ఫ్లోరు, రామ్‌నగర్ బ్రిడ్జి దగ్గర, అనంతపురము-515004.

(సిడి 2) పథకమూరి సుజాత, భర్త: పి. నాగరాజు, డోర్.నెం.4/1103, విద్యరణ్యనగర్, పాపంపేట, కళ్యాణదుర్గం బైపాస్, అనంతపురము, ఆంధ్రప్రదేశ్-515005.

సర్టిఫికేట్ డెటార్స్.

బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం, 1993 ప్రకారము రుణ బకాయిల వసూలు యొక్క సెక్షన్ 19(22) క్రింద గౌ॥ ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరి ట్రిబ్యునల్-2, హైదరాబాద్ ద్వారా ఆర్.పి.నెం.388/2023, తేది:28.12.2023తో జారీ చేసిన రికవరి సర్టిఫికేట్.

ఆదాయపు పన్ను చట్టం, 1961లోని 2వ మరియు 3వ షెడ్యూల్స్ మరియు పైన తెలిపిన రికవరీ సర్టిఫికెట్ నందు వడ్డీ, వ్యయాలు వగైరాలతో రూ॥2,00,27,995.11 (అక్షరాల రెండు కోట్ల ఇరవై ఏడు వేల తొమ్మిది వందల తొంభై ఐదు మరియు పదకొండు పైసలు మాత్రమే) యొక్క ఆర్.పి నెం.388/2023 నందు రికవరి ప్రొసీడింగ్స్ ను దిగువ సంతకందారు చేపట్టడం జరిగింది. రికవరి సర్టిఫికెట్ యొక్క సంతృప్తి మేరకు జోడించబడిన షెడ్యూలునందు వివరించిన తనఖా పెట్టిన/జతపరచిన ఆస్తి యొక్క విక్రయం కొరకు ఆదేశించడం జరిగింది. గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్, డి.ఆర్.టి వారి ద్వారా జారీ చెయ్యబడిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం (ఇదివరకే వసూలు చెయ్యబడిన ఏదేని మొత్తం మినహాయించి) తేది.23.04.2025నాటికి (విక్రయం కొరకు నిర్ణయించిన తేది) సూతనపాటి చితంబర్ మరియు ఇతరుల నుండి రూ॥2,00,27,995.11 (అక్షరాల రెండు కోట్ల ఇరవై ఏడు వేల తొమ్మిది వందల తొంభై ఐదు మరియు పదకొండు పైసలు మాత్రమే) (డిక్రీ మొత్తము) మరియు వడ్డీ, వ్యయం బకాయి కలదు. వ్యయాలు చెయ్యబడిన ఏదేని అదేశం యొక్క గైర్హాజరు నందు సదరు ఆస్తి ఇ-వేలం ద్వారా విక్రయించబడుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడినది.

కావున సదరు ఆస్తులను వాయిదా కొరకు తదుపరి ఎటువంటి ఉత్తర్వు జారీ చేయని పక్షములో ఇ-వేలం ద్వారా తేది.23.04.2025న సదరు ఆస్తి అమ్మబడును మరియు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ద్వారా వెబ్‌సైట్ www.baanknet.com ద్వారా ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ ద్వారా నిర్వహించబడును. సంప్రదించవలసిన నెంబర్:8291220220, మెయిల్ ఐడి:support.baanknet@psballiance.com, మరిన్ని వివరములకొరకు సంప్రదించండి: పి. నాగ శివ కుమార్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడిపత్రి బ్రాంచి, మొబైల్ నెం.9502184699, మెయిల్ ఐడి:ubin0805521@unionbankofindia.bank

వేలం అమ్మకమునకు సంబంధించిన ఆస్తుల యొక్క టైటిల్ గురించి, ఇబ్బందుల రుణముల సర్టిఫికెట్ మరియు టైటిల్ డీడ్స్ యొక్క కాపీల కొరకు షెడ్యూల్ ఆస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వారంతట వారే తనిఖీ చేసుకొనవలెను.

నియమ నిబంధనలు

1. సదరు స్థిరాస్తిని షెడ్యూల్‌లో తెలిపిన విధంగా అమ్మబడును.
2. సదరు ఆస్తులను రిజర్వు ధరలు: Lot No.1.Rs.85,00,000/- Lot No.2. Rs.72,00,000/- తగ్గకుండా అమ్మబడును.
3. సదరు ఆస్తులను తేది.23.04.2025న వేలం చేయబడును.
4. అమ్మకము గురించి ఏ అధికారి లేదా ఇతర వ్యక్తులకు నిర్వహించుటకు ఎటువంటి అధికారము లేదు. అయినప్పటికీ ప్రత్యక్షముగా గాని లేదా పరోక్షముగా గాని ఆస్తిపై వారి ఆసక్తి సేకరణలు కొరకు బిడ్డు దాఖలు చేయవచ్చును మరియు ఆదాయపు పన్ను సర్టిఫికెట్ ప్రొసీడింగ్స్ రూల్స్, 1962 లో పొందుపరచిన రూల్స్ ప్రకారము మరియు ఆదాయపన్ను చట్టం 1961లోని 2వ షెడ్యూల్లో పొందుపరచిన నిబంధనలకు లోబడి అమ్మకం నిర్వహించబడును.
5. ఇ-వేలం అమ్మకపు ప్రొసీడింగ్స్‌లో భాగంగా బిడ్డు దాఖలు చేయుటకు ముందుగానే ధరఖాస్తు ఫారము మరియు ప్రొసీడర్, వేలం అమ్మకము యొక్క వివరణాత్మక నియమనిబంధనల కొరకు మా వెబ్‌సైట్ www.baanknet.com ను క్షుణ్ణంగా పరిశీలించవలసిందిగా బిడ్డర్లను కోరడమైనది.
6. ఈ క్రింది సంతకముదారుకు తెలిసిన సమాచారము మేరకు షెడ్యూల్ అనుబంధములోని వివరములను పొందుపరిచినారు. కానీ ఈ ప్రకటనలో ఏవైన తప్పులు లేదా అసంబద్ధత లేదా తీసివేతలు ఉన్నచో క్రింది సంతకముదారు జవాబుదారి కాదు.
7. రిజర్వు ధరకు తగ్గకుండా బిడ్డు మొత్తమును దాఖలు చేసిన అతనినే బిడ్డు దాఖలు చేయుటకు చట్టబద్ధ అర్హత కలిగినట్లుగా సూచించి ఆస్తి అత్యధిక బిడ్డరునే ఆస్తి యొక్క కొనుగోలుదారుగా ప్రకటించబడును. అత్యధిక బిడ్డు స్వీకరించుటకు ఈ క్రింది సంతకముదారు పూర్తి హక్కులు కలిగియుండరు. అలాగే ఆపరు చేసిన మొత్తము స్పష్టముగా తగిన మొత్తమునకు సరిపోనిచో తిరస్కరించుటకు కూడా హక్కులు కలవు.
8. రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్ముగా తేది.21.04.2025 కన్నా ముందుగా RTGS/NEFT/Funds Transfer ద్వారా ఖాతా నెం.311221980050000 ఖాతా పేరు:Inward RTGS Account, IFSC Code:UBIN0931128 కు బిడ్డరు ద్వారా జమచేయవలెను లేదా రిజిస్ట్రార్, డిఆర్‌టి-2, హైదర

04ATP10_04ATP10.qxd 10-03-2025 PM 11:20 Page 1

పుట్టపర్తి విమానాశ్రయంలో నారా లోకేష్‌కు ఘన స్వాగతం

పుట్టపర్తి టౌన్, మార్చి 10, ప్రభాతవార్త

పుట్టపర్తి లోని సత్యసాయి విమానాశ్రయంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు,కూటమి పార్టీల నాయకులు భారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కళ్యాణోత్సవ మహోత్సవానికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించేందుకు సత్యసాయి జిల్లా పుట్టపర్తి కి సోమవారం సాయంత్రం 5.30 గంటలకు ప్రత్యేక విమానంలో విచ్చేసిన ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు పుట్టపర్తి విమానాశ్రయం వద్ద హిం దూపురం ఎంపీ బీకే పార్థసారథి, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్,ఎస్పి రత్న, సత్య సాయి జిల్లా టిడిపి అధ్యక్షులు అంజినప్ప,టీడీపీ యువ నేత పరిటాల శ్రీరామ్, అనంతపురం టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, రాష్ట్ర మీడియా టీడీపీ ఇన్‌ఛార్జ్ బీవీ వెంకట్రాముడు, బిజెపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, పుట్టపర్తి ఆర్ డి ఓ సువర్ణలు పుష్ప గచ్చం అందించి ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గం నుంచి తరలివచ్చిన కూటమి పార్టీల నాయకులను ,కార్యకర్తలును ఎయిర్ పోర్ట్ లాంఛ్ లో మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి నుంచి అర్జీలు స్వీకరించి ప్రత్యేకంగా ఫోటోలకు దిగారు. ఎయిర్ పోర్ట్ వద్ద మంత్రి లోకేష్ కు స్వాగ తం పలకడానికి విచ్చేసిన కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలతో కిటకిట లాడింది. అనంతరం ఇక్కడి నుంచి రోడ్డు మార్గాన కదిరికి బయలుదేరి వెళ్లారు.

నారా లోకేష్ కు స్వాగతం పలుకుతున్న ఎంపీ పార్థసారథి

.పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న మాజీ మంత్రి పల్లె

రాష్ట్ర మంత్రి నారాలోకేష్‌కు కదిరిలో ఘన స్వాగతం

కదిరి, మార్చి 10 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు సమర్పించడానికి కదిరికి విచ్చేసిన రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారాలోకేష్‌కు, కుటాగుల క్రాస్ వద్ద స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. బాణా సంచాలు పేల్చుతూ పూల వర్షం కురిపిస్తూ పూలబొకేలను అందజేసి మంత్రికి స్వాగతం పలికారు. రోడ్డు మార్గాన రోడ్లు భవనాల అతిథి గృహానికి మంత్రి చేరుకున్నారు. అక్కడి నుంచి నరసింహస్వామి ఆలయానికి చేరుకుని కళ్యాణోత్సవ కార్యక్ర మంలో పాల్గొన్నారు. మంత్రితోపాటు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, శ్రీ సత్య సాయి జిల్లా ఇన్‌చార్జ్ అనగాని సత్య ప్రసాద్, హిందూపురం పార్ల మెంట్ సభ్యులు బికె.పార్థసా రథి, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘు నాథరెడ్డి, సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు కల్వ కుంట్ల అంజినప్ప, టిడిపి రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి డా.పాల వల పవన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

మంత్రికి ఘన స్వాగతం పలుకుతున్న టిడిపి నాయకులు

మా సమస్యలను పరిస్కరించండి

- ఎంపి బికె పార్థసారథి దృష్టికి ఎల్ఐసి ఏజెంట్లు

అనంతపురం, మార్చి 10 ప్రభాతవార్త బ్యూరో

భారతీయ జీవిత భీమా ఏజెంట్లు సమాఖ్య (లియాఫి) ఆధ్వర్యంలో సోమవారం హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె.పార్థసారధిని కలిసి ఎల్ఐసి ఏజెంట్లు సమస్యలపై మెమోరాండం ఇవ్వడం జరిగింది. 1956లో 89వేల మంది ఏజెంట్లతో ప్రారంభమైన ఎల్ఐసి సంస్థ ప్రస్తుతం 14 లక్షల మంది ఏజెంట్లతో అతిపెద్ద భీమారంగ సంస్థగా రూపుదిద్దుకున్నదని, భారతీయ ప్రభుత్వానికి ఆర్థికంగా రహదారులు, రైల్వే అభివృద్ధి, నీటిపారుదల, విద్యుత్ రంగానికి చేయూతగా ఎల్ఐసి సంస్థ ఉంది. అలాంటి సంస్థను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఏజెంట్లు సమస్యలైన, కమిషన్ పెంచాలని అడిగితే ఇప్పుడు ఉన్న కమిషన్‌ని కూడా తగ్గించిందని, అలాగే పాలసి దారులకు పెనుభారంగా ఉన్న జిఎస్‌టిని ఎత్తి వేయాలని, బోనస్‌ను పెంచాలని, ఏజెంట్లకు ఇస్తున్న గ్రాడ్యూటీ పెంచాలని, గ్రామీణ ప్రాంత ప్రజలకు అనువుగా ఉండేటట్లు లక్షరూపాయల భీమా పాలసీలను, పునరుద్ధాటించాలని, డైరెక్టు ఏజెంట్స్‌కు ఇన్‌సెంటివ్ ఇవ్వాలని, తదితర డిమాండ్లతో గత 6 నెలల నుండి ఎల్ఐసి ఏజెంట్స్ ఆందోళన చేస్తున్నారని ఎంపి దృష్టికి తీసుకొచ్చారు. భారత ప్రభుత్వం, ఎల్ఐసి యాజమాన్యం వైకరికి నిరసనగా ఈ నెల 19వ తేదిన ఢిల్లీలోని జంతర్‌మంతర్ దగ్గర జెఎసి ఆధ్వర్యంలో లక్షలాది మంది ఏజెంట్లతో ధర్నా చేపట్టడం జరుగుతుందన్నారు. భారతదేశంలో ఉన్నటువంటి ఎంపిలు అందరిని కూడా మా యొక్క ధర్నాకు మద్దతు ఇచ్చి పాల్గొనాలని ఆల్ ఇండియా లియాఫ్ ఆధ్వర్యంలో మెమోరాండంలు ఇవ్వడం జరిగిందని, ఈ ధర్నాలో ఎంపి పార్థసారధి కూడా ధర్నాలో పాల్గొని సహకారం అందజేయాలని కోరారు. మా సమస్యలపై పార్లమెంట్‌లో చర్చించా లని కోరారు. ఎంపి స్పందిస్తూ ఏజెంట్ల సమస్యలపై పార్లమెంట్‌లో ప్రస్తావిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కడప డివిజన్ గౌరవ అధ్యక్షులు ఎస్.తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి కె.వెంకటేషులు, సీనియర్ ఏజెంట్లు ఎ.వెంకటనాయుడు, ఎం.వేణుగోపాల్, ఎం.మల్లిఖార్జునరెడ్డి, బాలం భాస్కర్, జి.శ్రీనివాసులు, నరేంద్ర, మధు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపి బికె.పార్థసారధికి వినతిపత్రం అందజేస్తున్న ఎల్ఐసి ఏజెంట్లు

సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పి4 కసరత్తు - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి (కలెక్టరేట్), మార్చి 10, ప్రభాతవార్త

సమగ్రాభివృద్ధే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర2047లో భాగంగా పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు పీ4 విధానం అమలుకు కసరత్తు జరుగుతోందని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ప్రజల నుంచి వినతలు స్వీకరించిన అనంతరం సిపిఓ ఆధ్వర్యంలో పి4 సంబంధించిన జిల్లా కలెక్టర్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్లోని 10 సూత్రాల్లో మొదటి సూత్రమైన శూన్యపేదరికం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్షిప్ (పీ4) విధానానికి ఉగాది నుంచి శ్రీకారం చుట్టనుందన్నారు. ప్రభుత్వం, దాతలు, ప్రజా భాగస్వామ్యంతో పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ఈ పీ4 విధానం అమలుకానుందని వివరించారు. సామాజికంగా, ఆర్థికంగా పైనున్న కుటుంబాలు సామాజిక బాధ్య తగా అట్టడుగునున్న కుటుం బాలకు మద్దతుగా నిలిచేలా భాగస్వాములను చేయ డం పీ4 విధాన మన్నారు. దీనిపై ప్రజల సూచనలు తీసుకుంటా మ న్నారు. క్యూఆర్ కోడ్ను స్కా న్ చేసి లేదా హెచ్‌టీటీ పీఎస్: // స్వర్ణాంధ్ర.ఏపీ. జీఓవీ. ఇన్/ పీ4 లింక్ ద్వారా ఈనెల 25 లోగా అభిప్రాయాలు తెలి యజేస్తే మీ సలహాలను ప్రశం సిస్తూ ఒక ప్రశంసా పత్రాన్ని అందజేస్తామని కలెక్టర్ తెలి పారు. ఈ కార్యక్రమంలో జాయి ంట్ కలెక్టర్ ఆఫీస్ కుమార్, డి.ఆర్.వో విజయ సారథి, ఆర్డీవో సువర్ణ, సిపిఓ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

గ్రానైట్ పరిశ్రమ సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తిన తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

- విద్యుత్ ఛార్జీలను, రాయల్టీ మొత్తాన్ని తగ్గించాలన్న ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిటౌన్, మార్చి 10 ప్రభాతవార్త

తాడిపత్రి ప్రాంతంలో మూతపడ్డ గ్రానైట్ పరిశ్రమను ఆదుకోవాలని తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి అసెంబ్లీలో గళమెత్తి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం అసెంబ్లీలో తాడిపత్రి ప్రాంతంలో మూతపడ్డ గ్రానైట్ పరిశ్రమ అంశాన్ని సభా దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీరు, తాగునీరు కరువైన సమయంలో తాడిపత్రి నియోజకవర్గంలో దాదాపు 1800 దాకా గ్రానైట్, నల్లబండల పరిశ్రమలు ఏర్పడ్డాయన్నారు.

దాదాపు 40 వేల మంది దాకా ఈ గ్రానైట్ పరిశ్రమ వల్ల ప్రత్యక్షంగా ఉపాధి పొందే వారన్నారు. అయితే గత వైసిపి ప్రభుత్వం నిర్వాకం వల్ల పెరిగిన విద్యుత్ ఛార్జీలు, రాయల్టీల వల్ల తాడి పత్రి ప్రాంతంలో గ్రానైట్ పరిశ్రమ ఘోరంగా దెబ్బతి నిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఫలిత ంగా ఈ పరిశ్రమ వల్ల ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్న కుటుంబాల్లో సగానికి పైగా వీధిన పడ్డాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆ పరిశ్రమ తిరిగి కోలుకో వాలంటే ప్ర స్తుతం యూనిట్‌కు 8 నుండి 9 రూపాయల వరకు వున్న విద్యుత్ చార్జీలను సబ్సిడీపై యూ నిట్ 2 రూపాయలకు తగ్గించడంతో పాటు రా యల్టీ మొత్తాన్ని కూడా తగ్గించాలని జె.సి అశ్మిత్‌రెడ్డి కోరారు.

అసెంబ్లీలో మాట్లాడు తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

ఎన్నికల హామీలను గాలికొదిలిన ఎన్డీఏ ప్రభుత్వం

- పాలకుల నిర్లక్ష్య వైఖరికి జీవించే హక్కులను కోల్పోతున్న ప్రజలు - ఆర్భాటమే తప్ప అభివృద్ధి శూన్యం

- 12న అనంతలో యువపోరుకు పెద్దఎత్తున తరలిరండి - వైసీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి

పామిడి, మార్చి 10 ప్రభాతవార్త

సంపద సృష్టిస్తాం.. అన్నివర్గాల ఆర్థికాభివృద్ధిని సాధిస్తాం.. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని ఎన్నికల్లో అనేక హామీలను గుప్పించి అధికారాన్ని చేపట్టిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికొందిలిందని వైసీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి ధ్వజమెత్తారు. లక్షలాదిమంది విద్యార్థులు, యువను మోసం చేసిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తూ ఈనెల 12న బుధవారం అనంతపురంలో భారీ ర్యాలీని చేపట్టి జిల్లా కలెక్టర్‌కు విన్నవించటంలో బాగంగా తలపెట్టిన యువత పోరుకు పార్టీ శ్రేణులు, విద్యార్థులు, యువత పెత్తఎత్తున తరలివ చ్చి జయప్రదం చేయాలని వైసీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి సోమవారం 'ప్రభాతవార్త' ద్వార పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అర్భాటమే తప్ప అభివృద్ధి ఎక్కడని ప్రశ్నిస్తూ విద్య, వైద్య రంగాలను నిర్వీర్యం చేస్తూ ఉద్యోగ నియామకాలను చేపట్టకుండా నిరుద్యోగ బృతిని అమలు చేయని కూటమి ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజురీయంబర్స్‌మెంట్‌కు తూట్లు పొడుస్తోందని విమర్శించారు. పాలకులు దోచుకోవటం దాచుకోవటం సిద్దాంతాన్ని విస్తరిస్తూ నిరంకుశ వైఖరిని అవలంభిస్తుండటంతో ప్రజలు జీవించే హక్కులను కోల్పోతున్నార న్నారు. నాడు బూటకపు మాటలతో మభ్య పెట్టిన చంద్రబాబునాయుడు, లోకేష్, పవన్‌కళ్యాన్ నేడు పాలకులుగా మారగా ప్రజలేమో వారి కభ ంద హస్తాల్లో చిక్కుకుని విల విలలాడు తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ నిర్లక్ష్య విధానాలను విడనాడి రాష్ట్రాభివృద్ధి ప్రజా సంక్షేమానికి పాటుపడాలని లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. దేశ చరిత్రలో రాష్ట్రాభివృద్ధి ప్రజల సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైందని ఇక వారి జిమ్మిక్కులు ఎంతోకాలం సాగవని ప్రజలు జగన్మోహన్‌రెడ్డి పక్షాన ఉన్నారని భవిష్యత్తు వైసీపీదే అని పెమ్మక చెన్నకేశవరెడ్డి జోష్యం చెప్పారు.

పెమ్మక చెన్న కేశవరెడ్డి.

సత్యసాయి జిల్లా కేంద్రంలో శాశ్వత భవనాలు నిర్మించండి

ప్రభుత్వాన్ని కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

పుట్టపర్తి టౌన్, మార్చి 10, ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లాకు శాశ్వతమైన ప్రభుత్వ భవనాలను కేటాయించాలని, పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సభ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. శాసన సభ లో సోమవారం ప్రశ్నోత్తరాల సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ తో పాటు అన్ని ప్రభుత్వ భవనాలు శాశ్వతంగా నిర్మించాలని, స్థల సేకరణ చేసి ప్రభుత్వం ద్వారా మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏప్రిల్ 4న 2022 నూతన జిల్లాలను ఏర్పాటు చేసింది.అయితే ప్రభుత్వ భవనాలు కానీ నిధులు కానీ ఎక్కడ నయా పైసా మంజూరు చేయలేదు. నూతన జిల్లాకు కనీసం తగినంత సిబ్బందిని కూడా కేటాయిం చలేదు. నూతన జిల్లాలకు స్థలాలను సేకరించి శాశ్వతమైన ప్రభుత్వ భవనా లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సభ ద్వారా సంబంధిత మంత్రిని ప్రత్యే కంగా కోరారు.సత్యసాయి జిల్లాలో కొత్తగా ఏర్పాటు అ యిన కలెక్టరేట్ ఇతర భవనాలు సత్తసాయి ట్రస్ట్ భవనాలలో కొనసాగుతున్నాయని ప్రత్యేకంగా గుర్తు చేశారు. ప్రభుత్వం త్వరగా జిల్లా కేంద్ర ంలో నూతన కలెక్టరేట్ తోపాటు సుమారు 52 డిపార్ట్మెంట్లో కార్యాలయాలను నిర్మించా లని కోరారు. నూతన జిల్లాలకు ప్ర భుత్వ భవనాలు స్థల సేకరణ సిబ్బంది కొరతపై ప్రభుత్వం పరిశీలన చేస్తుందని తప్పకుండా వాటికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని సంబంధిత మంత్రి హామీ ఇచ్చారు.

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

యువత పోరును జయప్రదం చేద్దాం

- పోస్టర్ల ఆవిష్కరణలో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

అనంతపురం సిటీ, మార్చి 10 ప్రభాతవార్త

విద్యార్థులు నిరుద్యోగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సాధించేందుకై వైసిపి ఆధ్వర్యంలో చేపడుతున్న ఈనెల 12న నిర్వహించనున్న యువతపోరును జయప్రదం చేద్దామని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా వైసిపి కార్యాలయంలో ఆయన సోమవారం యువతపోరు పోస్టర్ల ఆవిష్కరణను జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పార్టీ ప్రజా ప్రతినిధులు, నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి పాలన లో అన్ని వర్గాలను మోసం చేస్తోందన్నారు. ప్రధానంగా ఫీజు రీయెంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలల్లో ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి తీసుకొస్తున్నారన్నారు. బడ్జెట్‌లో సైతం అరకొరగా నిధులు కేటాయించారన్నారు. అదే విధంగా ఎన్నికల్లో నిరుద్యోగులకు రూ.3వేల నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి బడ్జెట్‌లో కేటాయింపులే చేయలేదన్నారు. అదే విధంగా వైసిపి పాలనలో నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహ న్‌రెడ్డి 17 మెడికల్ కళాశా లల నిర్మాణానికి శ్రీకారం చుడితే నేడు కూటమి ప్రభుత్వం వా టిని ప్రైవేట్ పరం చేయడానికి యత్నిస్తోందని విమర్శి ంచారు. విద్యార్థులు, యువ తకు అండగా వైసిపి నిలుస్తోం దని, అందులోభాగంగా యువత పోరు కార్యక్రమాన్ని ఈ నెల 12న నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీని చేపట్టి, కలెక్టర్‌కు వినతిపత్రం అందించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి విద్యార్థులు, నిరు ద్యోగులతోపాటు వైసిపి శ్రేణులు హాజరు కావాలని ఆయన పిలుపు నిచ్చా రు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

ఖాద్రీశుని బ్రహ్మోత్సవాల్లో మంత్రి లోకేష్

(మొదటి పేజీ తరువాయి) ఆలయ అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. మంత్రి నారా లోకేష్ రాకను పురస్కరించుకుని పార్టీశ్రేణులు పెద్దఎత్తున బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తోపాటు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, హిందూపూర్ ఎంపీ బీకే పార్థసారథి, టీడీపీ సీనియర్ నేత పల్లె రఘునాథరెడ్డి, ఇతర టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌కు అడుగడుగునా జన నీరాజనం :

సత్యసాయి జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి లోకేష్ కు అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పట్టారు. పుట్టపర్తి విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో కదిరి వస్తుండగా పార్టీ శ్రేణులు, ప్రజలు అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. ప్రతి గ్రామానా ఘనస్వాగతం పలుకుతూ పూలవర్షం కురిపించారు. దారిపొడవునా బాణసంచా కాల్చుతూ తమ అభిమానం చాటుకున్నారు. కాన్వాయ్ ను ఆపి ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేందుకు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.

ఉపాధి హామీ కింద కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మార్చి 10 ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. సోమవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ఉపాధి హామీ పథకం, జిఎస్‌డబ్ల్యుఎస్, ఎంఎస్‌ఎంఈ సర్వే, పి4 సర్వే, తదితర అంశాలపై ద్వామా పిడి, డిఎల్‌డిఓలు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, ఏపిడిలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద సిసి రోడ్లకు సంబంధించి 1,901 మంజూరు కాగా, 210 పెండింగ్ వున్నాయని, బిటి రోడ్లకు సంబంధించి 9 మంజూరు కాగా, 3 పెండింగ్ వున్నాయని వాటిని వేగవంతంగా పూర్తిచేయాలన్నారు.

సిసి డ్రైన్స్‌కి సంబంధించి 470 మంజూరు కాగా 182 గ్రౌండింగ్ కాగా, మిగిలిన వాటిని గ్రౌండ్ చేయాలని ఆదేశించారు. పశువుల షెడ్లకు సంబంధించి 1,737 మంజూరు కాగా, 492 పెండింగ్ వున్నాయని, వాటిని ఏర్పాటు చేయాలన్నారు. పశుగ్రాసం పెంచడానికి సంబంధించి వెయ్యి ఎకరాల్లో చేపట్టాలని లక్ష్యం విధించగా, ఇప్పటివరకు 31 శాతం లక్ష్యం పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన వాటికి మంజూరులు తీసుకొని లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. పల్లె వనాలకు సంబంధించి 31 చేపట్టాల్సి వుందని, వాటిని ఏర్పాటు చేసేలా చూడాల న్నారు. ఖాళీగా ఉన్న 72 ఫీల్డ్ అసిస్టెంట్లు, సీనియర్ మేట్లను వారం రోజుల్లో నియమించాలన్నారు. లేబర్ బడ్జెట్ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఫారంపాండ్ పనులకు సంబంధించి 8,670 లక్ష్యం విధించగా, ఇప్పటివరకు 5,341 పూర్తి కావడం జరిగిందని, మిగిలిన వాటికి మంజూరులు తీసు కుని పనులను గ్రౌండింగ్ చేయాలన్నారు. 7,862 వ్యక్తిగత ఇంకుడు గుంతలు చేపట్టా లనే లక్ష్యం వుండగా, ఇప్పటివరకు 5,320 ఇంకుడు గుంతలు పూర్తి కావడం జరిగిందని, మిగిలిన లక్ష్యాన్ని మార్చి 15 లోపు పూర్తిచేసేలా చూడాలన్నారు. అమృత్, మినీ అమృత్ సరోవర్ పనులకు సంబంధించి 763 మంజూరు కాగా, 396 పూర్తి కావడం జరిగిందని, మిగిలినవి వారంలోపు గ్రౌండ్ చేయాలని ఆదేశించారు.

రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్‌కు సంబంధించి 400 మంజూరు కాగా, 354 పూర్తిగా కావడం జరిగిందని, మిగిలినవి 46 గ్రౌండ్ కావాలని ఆదేశించారు. జిఎస్.డబ్ల్యుఎస్ అంశాలకు సంబంధించి సర్వే, ఎనర్జీ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, వార్డు ఎనర్జీ అసిస్టెంట్లు, తదితరులు తక్కువగా అటెండెన్స్ నమోదు చేస్తున్నారని, సచివాలయ ఉద్యోగులు ప్రతిరోజు పూర్తిగా బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేసేలా చర్యలు తీసుకోవా న్నారు. ఏపి సేవా సర్వీసెస్, చిల్డన్ విత్‌ఔట్ ఆధార్‌కు సంబంధించి పెండింగ్ పూర్తి కావాలన్నారు. ఎంఎస్‌ఎంఈ సర్వేకు సంబంధించి పెండింగ్ వున్న 21,883 మంది సర్వే వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పి4 సర్వేకు సంబంధించి పెండింగ్ లేకుండా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ద్వామా పిడి సలీమ్‌భాష, డిపిఓ నాగరాజునాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్